18వ రోజు

మనము ప్రత్యేకమైన వారీగా జీవించడానికి కావాల్సిన ధైర్యం

దానియేలు 1:3-21

కంఠస్థ వాక్యం - దానియేలు 1:8,9

రాజు భుజించు భోజనమును పానముచేయు ద్రాక్షారసమును పుచ్చుకొని తన్ను అపవిత్రపరచుకొనకూడదని దానియేలు ఉద్దేశించి, తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడు కొనగా దేవుడు నపుంసకుల యధిపతి దృష్టికి దానియేలునకు కృపాకటాక్షమునొంద ననుగ్రహించెను.

నేటి సత్యం: దేవునిని అనుసరించి జీవించినప్పుడు కొన్నిసార్లు మన చుట్టూ ఉన్నవారికి భిన్నంగా నిలబడాల్సి వస్తుంది. అయినప్పటికీ మనము జ్ఞానంతో, వినయంతో, ధైర్యంతో దేవునికి నమ్మకంగా ఉండాలి.

1. మన విలువలను బట్టి మన తీర్మానాలు మనము నిర్ణయించుకోవాలి

⇒ “దానియేలు తనను తాను అపవిత్రపరచుకోకూడదని నిశ్చయించుకున్నాడు” - దానియేలు 1:8

⇒ సరైనది ఏమిటో తెలిసినా, రాజీ పడాలని నేను ఒత్తిడిని అనుభవిస్తున్న విషయం ఏది? పని విషయంలోనా? స్నేహితుల విషయంలోనా? బంధాల విషయంలోనా? డబ్బు విషయంలోనా? సోషల్ మీడియా విషయంలోనా? రహస్య అలవాట్ల విషయంలోనా? కుటుంబ ఒత్తిడి విషయంలోనా?

⇒ మళ్ళీ ఒత్తిడి రాకముందే నేను ఏమి నిర్ణయించుకోవాలి?

2. స్థిరముగా, దృఢంగా మరియు గౌరవంగా మన తీర్మాణాలమీద నిలబడాలి

⇒ దానియేలు అమర్యాదగా లేదా గర్వంగా ప్రవర్తించలేదు. అతను జ్ఞానంతో మరియు గౌరవంతో నిలబడ్డాడు.

⇒ నేను స్పష్టంగా మరియు గౌరవప్రదంగా "కాదు" అని చెప్పాల్సిన విషయం ఏదైనా ఉందా?

⇒ దేవునికి నమ్మకంగా ఉండి, మనుష్యులను కూడా గౌరవించే విధంగా నేను ఎలా స్పందించగలను?

3. ఫలితాన్ని దేవునికి వదిలివేయండి

⇒ నేను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్న ఫలితం ఏమిటి?

⇒ ఏది సరైనదో అది చేసి, ఫలితాన్ని దేవునికి వదిలివేస్తే నా జీవితము ఎలా ఉంటుంది?

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు

⇒ మన విలువలను బట్టి మన తీర్మానాలు మనము నిర్ణయించుకోవాలి

⇒ స్థిరముగా, దృఢంగా మరియు గౌరవంగా మన తీర్మాణాలమీద నిలబడాలి

⇒ ఫలితాన్ని దేవునికి వదిలివేయండి